విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 03, జనవరి 2025

కామ్రేడ్ ఏబీ బర్ధన్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - బేతంచెర్ల : స్వాతంత్ర్య సమర యోధుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబీ బర్ధన్ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ కామ్రేడ్ ఏబీ బర్ధన్ సెప్టెంబరు 25 1924 న బ్రిటిష్ ఇండియాలోని బెంగాల్ ప్రెసిడెన్సీకి చెందిన బరిసాల్‌లో జన్మించారని, తన 15వ యేట నుండి కమ్యూనిస్టు భావాలను కలిగియు ండి నాగపూర్ వెళ్లి, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ లో చేరారని, ఆ కాలంలో నిషేధిం పబడిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లో అదే సంవత్సరం చేరారని,ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, 1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్‌పుర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది,1990లో దేశ రాజకీయాల్లో ప్రవేశి ంచి, సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. 1996లో యూపీఏ1 సంకీర్ణ ప్రభుత్వ ంలో సీపీఐ చేరడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారు.కాంగ్రెస్, భాజపా యేతర పక్షాలను ఖర్డ్ ఫ్రంట్‌గ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్ డి దస్తగిరి పట్టణ కార్యదర్శి నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్లకృష్ణ,సిపిఐ నాయకులు మధురామయ్య,మధు లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాంట్రాక్ట్, ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులు ఎంపిక

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన డి.శ్రీనివాసులుని నంద్యాల పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టర్స్ ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర కార్యదర్శి పూతోట ప్రకాష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి.సోమన్న, పట్టణ ఏఐటీయుసి అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీనివాసులు రాష్ట్ర సహా య కార్య దర్శిగా ఎన్నికవ్వడం అభినందనీయమన్నారు. నంద్యాల పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొంటూ నంద్యాల పట్టణ ఏఐటియుసి కార్యదర్శిగా కొనసాగుతూ నేడు రాష్ట్ర స్థాయిలో పదవి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మెడికల్ కాంట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుశీలమ్మ, పబ్లిక్ టాయిలెట్ యూనియన్ నాయకురాలు సుబ్బమ్మ, ఈశ్వరమ్మ, స్కూల్ ఆయా యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, బీబీ, పక్కిరమ్మ, కార్మికులు తొలిసమ్మ, నారాయణ, శివమ్మ, శివన్న, మధు, సావిత్రమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

మరమ్మత్తులకు గురైన గేట్లు పరిశీలన

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు తెలుగుగంగ రిజర్వాయర్‌లో భాగమైన 1-ఆర్ తూము గేట్లు మరమ్మత్తుకు గురైంది. రబీ సీజన్ ప్రారంభం కావడంతో వెలుగోడు, అబ్దుల్లాపురం, గుంతకందాల పొలాలకు సాగునీటి అవసరం ఏర్పడింది. ఈ తూము కింద సుమారు 4,000 ఎకరాలకు పైగా సాగు అవుతుంది. రైతుల విజ్ఞప్తి మేరకు తూము గేట్లు మరమ్మతులకు గురికావడంతో జలవనరుల శాఖ అధికారులతో కలిసి చేపట్టవలసిన చర్యలపై గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నేరుగా పరిశీలించారు. వాటి మరమ్మత్తుల గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగంగ ప్రాజెక్టు ఈఈ జయపాల్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ పొన్నూరు రామలింగారెడ్డి, వన్ ఆర్ తూము డిస్ట్రిబ్యూటరీ కెనాల్ అధ్యక్షుడు నాగశేఖర్, రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్ రెడ్డి, మోమిన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామంలో మిట్టపల్లె, కాపులపల్లె గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ తులసి రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అధికారులకు తెలియజేసి వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. పంచాయతీ సెక్రెటరీ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్నట్లు ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించాలని అలాగే గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు వీఆర్వో మధు, వెల్ఫేర్ అసిస్టెంట్ వరప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేఖర్ బాబు, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ సౌందర్య, ఏఎన్ఎం కే రామ సుబ్బమ్మ, ఆశ వర్కర్ సుమలత, లైన్ మెన్ హుస్సేని గ్రామ ప్రజలు నారపురెడ్డి రామసుబ్బారెడ్డి, మహానంది రెడ్డి, పాల్గొన్నారు.

పరిష్కారం చూపని గ్రామసభలు

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని పార్నపల్లి గ్రామంలో గురువారము గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజా సంఘాలు రైతు సంఘాలు భూమి సమస్యలపై ఎన్నిసార్లు రెవెన్యూ గ్రామ సభలో అర్జీలు ఇచ్చిన రైతుల యొక్క సమస్యలు పరిష్కారం కావడం లేదని రెవెన్యూ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సభలో రైతులు పాల్గొకపోవడంతో జనం లేక కాళీ కుర్చీలతో రెవెన్యూ గ్రామసభ దర్శనమిచ్చింది. అనంతరం రైతులు మండలంలో నెలకొన్న భూ సమస్యలతో కూడిన వినతి పత్రం తహాశీల్దార్‌కు సమర్పించారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చింతలచెరువుకు చెందిన దూదేకుల సుబ్బరాయుడు (41) కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు గురువారం తెలిపారు. వారి వివరాల మేరకు చింతలచెరువుకు చెందిన దూదేకుల సుబ్బరాయుడు తను కౌలుకు తీసుకున్న పొలంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు గత సంవత్సరం డిసెంబర్ 26న గడ్డిమందు పిచికారి చేస్తూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబీకులు స్థానిక కేరళ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు వివరించారు.కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలియజేసారు.

అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలపై యుఓఆర్డి మురారి సచివాలయ సిబ్బందితో గురువారం సమీక్ష నిర్వహించారు. వెలుగోడు ఒకటో సచివాలయంలో సర్పంచ్ జైపాల్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈఓఆర్డి మాట్లాడుతూ ఓపెన్ డ్రైనేజీ కాలువలు ఉండటం వల్ల దోమల పెడతా ఎక్కువగా ఉన్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, గ్రామపంచాయతీ తగిన చర్యలు తీసుకో వాలని అన్నారు. త్రాగునీరు, రోడ్లు, పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యము తదితర అంశాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుంకన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరికీ జరిమానా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐలు నగిన, జయప్ప లు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరు పట్టుబడ్డారు. వారిలో నంద్యాల టౌన్ కు చెందిన బండి చంద్రశేఖర్, చింతకుంటకు చెందిన గైబు వలిలను మెజిస్ట్రేట్ ఈశ్వర వరప్రసాద్ ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించారు. ఈ సంద ర్భంగా టౌన్ ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆది రాజ్ సింగ్ ఆదేశాల మేరకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృ తంగా నిర్వహిస్తున్నామన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిని కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శైలజను ఆళ్లగడ్డ న్యాయవాదులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఐదవ అదనపు జిల్లా కోర్టు ఏపీపీ శివప్రసాదరావు, సీనియర్ న్యాయవాది సిరిమల్లె రమణయ్య ఆధ్వర్యంలో గురువారం సీనియర్ సివిల్ జడ్జిని కలిసి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గుర్రెడ్డి, శ్రీనివాసులు, లత తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా దారులను కట్టడి చేయడంలో విఫలం

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : వైయస్సార్ నగర్, నందమూరి నగర్‌లలో భూకబ్జా దారులను కట్టడి చేయడంలో ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు విఫలం అయ్యారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలైన నందమూరి నగర్, వైయస్సార్ నగర్‌లో ఉన్న ఖాళీ స్థలాలను కబ్జా చేస్తున్న ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ఇప్పటికీ అక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయన్నారు. ఆ స్థలాలు కంప చెట్లతో అడవిని తలపించే విధంగా ఉండడంతో ఆస్థలాల కోసం భూ కబ్జాదారులు పోటీపడి ఒక ప్లాట్ మీద రెండు లేదా మూడు పట్టాలు పుట్టిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. గతంలో స్వర్గీయ భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నందమూరి నగర్ లో పేదల కోసం ఇచ్చిన ఇంటి స్థలాలు ఎందుకు ఖాళీగా ఉన్నయో పరిశీలన చేసి కొన్ని ప్లాట్లను గుర్తించి పేదలకు ఇవ్వడం జరిగిందని అన్నారు ఇప్పుడు వైయస్సార్ నగర్ లో ఎల్ పి నెంబరు. 3, 4 ఎల్ పి నెంబర్ 2 బ్లాక్ ఎల్ పి నెంబర్ 1 ఎల్ పి నెంబర్ 5 ట్రైలర్ కాలనీ, ఇలా అన్ని ఏరియాలలో ప్లాట్లు కబ్జాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మున్సిపల్ అధికారులు ఖాళీ స్థలాలను పరిశీలన చేసి యజమానుల ఆధీనంలో లేని స్థలాలను ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీగా కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి భాష మబ్బులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎఫ్ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు 2016 నుండి 2019 వరకు పెండింగ్‌లో ఉన్నటువంటి ఈపీఎఫ్ మొత్తాన్ని మున్సిపల్ కార్మికుల ఖాతాలో జమ చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆత్మకూరు తాలూకా కమిటీ నాయకులు టి.ప్రతాప్ ,కన్వీనర్ ఏ.బిసన్నలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల యొక్క పిఎఫ్ డబ్బులను కూడా తమ ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈఎస్ఐ సంబంధించిన అప్కస్ అయినప్పటి నుంచి కార్మికుల జీతాల నుండి జీతం కట్ అవుతూ వస్తుంది. ఈ ఎస్ ఐ సంబంధించిన పేపర్స్ కార్మికులకు ఇచ్చినప్పటికీ హాస్పిటల్లో అవివేవి వర్తించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందుల గురవుతున్నారన్నారు వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గత సంవత్సరం మార్చి నెలలో పీహెచ్ వర్కర్స్ 20 మందికి రూ.6,000వేలు జీతం తగ్గించారు. ఆ విషయంపై పలుమార్లు అధికారులకు తెలియపరిచిన అధికారులు ఎవరూ పట్టించుకోలేదు తక్షణమే కమిషనర్ చొరవ తీసుకొని కార్మికుల ఖాతాలలో 6000 రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2000 సంవత్సరంలో చేరునటువంటి 11 మంది కార్మికులను 2011లో చేరినట్టుగా అప్కాసులో రాశారు. ఈ సమస్యను కూడా పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా ఇప్పటికీ 11 మంది మున్సిపల్ కార్మికులు మరణించారని వారికి సంబంధించిన పిఎఫ్ అమౌంట్ పెండింగ్లో ఉన్నందువలన వారి కుటుంబాలు ఇబ్బందుల గురవుతున్నారని మరణించిన కార్మికుల యొక్క పిఎఫ్ డబ్బులను వారి కుటుంబాలకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రాజీవ్, చిన్న నందయ్య,దానమయ్య, నరసింహుడు, దొరస్వామి,శేఖర్,శపర్ రావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీలో ప్లాస్టిక్ నియంత్రణకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని సర్పంచ్ తులసమ్మ, ఈఓఆర్‌డి తాహీర్‌హుసేన్‌లు పిలుపునిచ్చారు. చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయల సిబ్బంది దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ సంచులు విక్రయించకుండా అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నామన్నారు. అలాగే మేజర్ గ్రామ పంచాయితీ పరధిలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి వేసేందుకు డంపింగ్ యార్డు షెడ్డు నిర్మాణం చేపట్టేందుకు స్థలం కొరకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెలుతామన్నారు.అనంతరం ఏపిఓ నిర్మల మాట్లాడుతూ ప్రతి సచివాలయ సిబ్బంది జాబ్ కార్డుల ఉన్న వారి ఇంటికి వెళ్ళి పనులకు వెలుతున్నారా లేరా అని పరిశీలించి పనులకు వెళ్ళేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యాలయ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

బహుళ పంటలతో రైతుకు లాభాలు

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలంలోని వేల్పనూరు, రేగడగూడూరు రైతు సేవా కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో మండల పరిధిలోని రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హులవుతారని అన్నారు. ఏకపంట కాకుండా బహుళ పంటలు వేసుకోవడం వలన రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయని ఏవో తెలిపారు. మినుము పంటలో పల్లాకు తెగులు ఉధృతి ఉన్నచోట సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వరి పంట సాగులో సూడోమోనస్ బయోఫసిసైడ్ పిచికారి చేసుకోవడం వలన నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్ల 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చునని అన్నారు. నార కొసలు తుంచి నాటుకోవడం వలన కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని, అంతే కాకుండా పిలకలు అధికంగా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేంద్ర, స్వర్ణలత, లక్ష్మీ ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ ఒప్పందం రద్దు హర్షణీయం

విశాలాంధ్ర - కర్నూలు : అదాని కంపెనీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసుకోవడం చాలా హర్షనీయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందం వల్ల స్మార్ట్ మీటర్లు కు అధిక రేట్లు చెల్లించడం ప్రజల పై అధిక భారం పడుతున్నదని గమనించిన తమిళనాడు ప్రభుత్వం సమీక్ష చేసుకొని రద్దు చేసుకున్నదన్నారు. రాష్ట్రములో ఈ విద్యుత్ ఒప్పందం ను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసుకొని భారీ లంచం తీసుకున్నట్లు అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందన్నారు. అధికారంలోకి రాక ముందు ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించి అధికారం లోకి వచ్చిన తర్వాత అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందం ను అమలు చేసి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేసేందుకు సిద్ధం కావడం, ఒప్పందంను పరిశీలిస్తానని చెప్పడం చాలా శోచనీయం. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేసుకున్న ఒప్పందం ను వ్యతిరేకిస్తూ దాన్ని కొనసాగించడానికి సిద్ధం కావడం అంటే కేంద్రంలో అదానికి అండగా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీకి భయపడే. ఇప్పటికయినా తమిళనాడు ప్రభుత్వం మాదిరి ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదాని కంపెనితో చేసుకున్న ఒప్పందం ను తక్షణమే రద్దు చేసి ప్రజలపై విద్యుత్ భారం వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారి దిగా పని చేస్తున్న దినపత్రిక విశాలాంధ్ర అని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం కోవెలకుంట్ల విశాలాంధ్ర రిపోర్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే గ్రామ సభ

విశాలాంధ్ర - ప్యాపిలి : పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ ఈవో శివకుమార్, సర్పంచ్ లక్ష్మీదేవి వారు అన్నారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రజలు నివసించేపరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి పన్ను, కొళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అలాగే ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేపడితే తక్షణమే పంచాయతీ అనుమతులు తీసుకోవాలని లేని పక్షంలో అక్రమ ఇంటి నిర్మాణాలను నిలిపివేస్తామని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమణ, వైద్య సిబ్బంది రాఘవేంద్ర, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం సరి చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : మిట్టపల్లి గ్రామంలో విరిగిన కరెంటు స్తంభం తొలగించి వెంటనే నూతన స్తంభం ఏర్పాటు చేయాలని మిట్టపల్లె, కాపులపల్లె గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ తులసి రెడ్డి మాట్లాడుతూ స్తంభం విరిగి రోడ్డుపైన అడ్డంగా పడి రెండు, మూడు రోజులు అయిందని ఎదురుగా ప్రభుత్వ పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం ఉందని, నివాసాలకు కరెంటు సరఫరా ఆగిపోయిందని అయినప్పటికి విద్యుత్ అధికారులు నూతన స్తంభం ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధించలేదని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే నూతన స్తంభం ఏర్పాటు చేసి విరిగిపోయిన స్తంభం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారపురెడ్డి రామసుబ్బారెడ్డి, మహానంది రెడ్డి, సుబ్బారెడ్డి,కుందం వెంకట సుబ్బారెడ్డి, దండే కుళాయి రెడ్డి, యన్నం వెంకటసుబ్బారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాంకో ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కలవటాల గ్రామంలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి చికిత్సను అందించారు. 106 మంది రోగులకు రెండు నెలలకు సరిపడా మందులను అందజే శారు. వ్యాధుల పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. ఇలాంటి వ్యాధి సోకిన వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రజలు తగిన అవగాహన కలిగి ఉండాలని, పూర్తిగా నిర్మూలించవచ్చని ప్రభుత్వమే క్షయ వ్యాధిగ్ర స్తులకు పూర్తిగా మందులను అందిస్తున్నదని, క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకోవాలని ఎలాంటి భయాలు వద్దని వైద్యుల సూచనలను తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్ర మంలో రాంకో మైన్స్ జీఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డీఎం నాయుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ట్రీ వేడుకలో ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం పెద్ద చర్చి ఆవరణలో చర్చ్ అఫ్ సౌత్ ఇండియా, డైయాసిస్ హెూలీ క్రాస్ కాథెడ్రాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ట్రీ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. వారికి చర్చి పాస్టర్లు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఇటీవల ఉత్తమ టీచర్ అవార్డు పొందిన వారికి పెద్ద చర్చికు చెందిన దాదాపు 10 మంది ఉపాసకులు 70 ఏళ్ళు పూర్తి చేసుకున్నందుకు వారందరూ పూర్తి ఆరోగ్యంతో మిగిత జీవితాన్ని ఆ పరలోక ప్రభువు కృపకు పాత్ర పొందాలని వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అభివృద్ధిలోకి రావాలని ఆ భగవంతుడుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని, వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గరాముడు,నందం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు రేంజ్ డిఐజికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 2025 నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్‌ను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ, హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్ల పోస్టులను ఆయాల పోస్టులను భర్తీ చేయాలని, నెల, నెలా ఈవెంట్ బిల్లులు, సంపూర్ణ పోషణ బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించాలని గురువారం అంగన్వాడి పీడీ నిర్మలకి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ . మునెప్ప, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.చాందిని, జిల్లా ఆఫీస్ బేరర్స్ సంధ్యారాణి, సుజాత వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా జె.లలితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో ఖాళీ అయిన అంగన్వాడీ పోస్టులను 3 నెలలకో సారి నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తున్నారని, కర్నూలు జిల్లాలో చాలా నెలల నుండి ఖాళీగా ఉన్న అంగన్వాడి, హెల్పర్ల పోస్టులు భర్తీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ల ఈవెంట్ బిల్లులు, సంపూర్ణ పోషణ బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లించకపోవడం వలన సెంటర్లను నడిపించడానికి టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని వారు పీడీ నిర్మలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 95 టీచర్ పోస్టులను, 25 హెల్పర్ల పోస్టులను, ఒక మినీ సెంటర్ పోస్టును భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుంటామని పీడీ తెలియ చేసిందన్నారు. జనవరి నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, పెండింగ్లో ఉన్న ఈవెంట్ బిల్లులు, సంపూర్ణపోషణ బిల్లులు, కరెంటు బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

భారీ పేలుడుతో రైతులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: బోరు బావి నుంచి భారీ పేలుడు సంభవించి ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని చిన్న పెండేకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు..చిన్న పిండేకల్ గ్రామానికి చెందిన చంద్ర పొలంలో నెల క్రితం కొత్త బోరు బావి వేయించారు. గురువారం చంద్ర, పుష్పావతి, జయరాంల పొలంలో బోరుబావికి పైపులు దింపుతుండగా పైపులకు రాయి అడ్డగించినట్టు ఉండడంతో షేక్ చేసే సమయంలోనే భారీ పేలుడు సంభవించింది. భూమిలో నుంచి మట్టి, రాళ్లు పేలి ఆ ముగ్గురు రైతుల ముఖాలకు తీవ్ర గాయాలు సంభవించాయి. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు గమనించి, చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ తీవ్ర గాయాలు అయినందున మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేసినట్లు క్షత గాత్రుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఎప్పుడు చూడ లేదని వినలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

ముమ్మాటికీ ఆ రైతు తప్పిదమే: బోరు బావి పేలుడు ఘటనలో గాయపడిన చంద్ర ముమ్మాటికి తప్పిదమే అంటూ చిన్న పెండేకల్ గ్రామ ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. రైతు చంద్రకు సంబంధించిన బోరుబావిలో పైపులు దింపేందుకు రాళు అడ్డం వస్తున్నాయని జయరాం సలహాలతో సదరు రైతు చంద్ర బోరుబావిలోకి (పెద్దపెద్ద గుండెలను) పేల్చేలే మందు పౌడర్ వేసినట్టు సమాచారం. మందు పౌడర్ బోరుబావిలోకి వేసిన 15 రోజులు దాకా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని తెలిసినప్పటికీ, బోరు బావిలో పైపులు దించండి అని జయరాం సలహా చెప్పినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత ఘటనపై తాలూకా ఎస్సై రామాంజనేయులును వివరణ కోరగా బోరు బావిలో బ్లాస్ట్ అయితే కాలేదన్నారు. బోరు బావులోకి పైపులు దించడంతో గ్యాస్ ఉత్పత్తి జరిగి, ఒక్కసారిగా గ్యాస్ బయటకు దూసుకు రావడంతో సదరు రైతులకు ముఖానికి బొబ్బర్లు రావడము జరిగిందని ,ఎక్కడ కూడా రక్తపు గాయాలు కాలేదని, కేసు పెట్టబోమని వివరణ ఇచ్చారు.

దరఖాస్తులు ఇవ్వండి, సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర -క్రిష్ణగిరి: రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు ఇవ్వండి, సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ దేవ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోకులపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశారన్నారు. వచ్చిన దరఖాస్తులపై విచారణ చేపట్టి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సాగులో ఉన్న రైతు భూములను కొంతమంది తమ భూములను ఆన్లైన్ చేసుకున్నారని ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులను గ్రామీణ ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, సర్వేర్ ప్రేమ్ కుమార్, ఫారెస్ట్ బీట్ అధికారి రామచంద్రుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలి

విశాలాంధ్ర- పత్తికొండ: న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో ఐఏఎల్ 2025 నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల కు రక్షణ కరువైందని, రాష్ట్రంలో ఏదో ఒకచోట నిత్యం న్యాయవాదులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు. న్యాయవాదులు సత్య నారాయణ, నాగభూషణం రెడ్డి, నాగేష్, సుధా కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, పంపాపతి, ప్రసాద్ బాబు, నారాయణస్వామి, నెట్టికల్ పాల్గొన్నారు.

ఆలూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి చిదానందకు ఇవ్వాలి

విశాలాంధ్ర - హొళగుంద: బీజేపీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు గత 30 సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవలు చేసిన హొళగుంద మండలానికి చెందిన నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానందకు ఆలూరు మార్కెట్ యార్డ్ పదవిఇవ్వాలని బిజెపి మండల కన్వీనర్ ఈ డిగ సుధా డిమాండ్ చేశారుఎన్డీఏకూటమిలో భాగంగా ఆలూరు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి బిజెపి పార్టీకిఇవ్వాలని కోరారు. ఈడిగ సుధా మాట్లాడుతూ గతంలో చిదానంద ఆలూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగపోటీ చేశారని బీజేపీ చేసిన అభివృద్ధికి గుర్తించి, పార్టీ అధిష్టానం వీరికి ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరపాలక అధికారులు, సిబ్బంది, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కమిషనర్ నివాసంలో అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ కేక్ కట్ చేశారు. మేనేజర్ చిన్నరాముడు, ఎంహెచ్‌ఓ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్‌ఓ ఇశ్రాయేలు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, వాజీద్, ఆర్‌ఐలు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

పదో తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండగిరి పంచాయతీలోని అర్జీ నగర్ కాలనిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ మండల సమితి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు టీకే శ్రీనివాస్ చేతుల మీదుగా ఎస్టీయూ రాష్ట్ర అకాడమిక్ కమిటీ మెంబర్ బి.మహదేవప్ప, ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న, జిల్లా కార్యదర్శి బి.గోపాల్, సీనియర్ నాయకులు ఎం.నరసింహ రెడ్డి, వీరప్ప, దాసన్న, భాస్కర్, యువ కార్యకర్తలు ప్రభన్న, వెంకటరాముడు,పవన్ కళ్యాణ్ లు పదవ తరగతి స్టడీ మెటీరియల్స్‌ను ఆవిష్కరణ చేసి, పేద విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో సత్ఫలితాలు సాధించాలంటే క్రమశిక్షణతో కూడిన చదువు అభ్యసించాలని అన్నారు. స్టడీ మెటీరియల్ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువును మించిన వృత్తి లేదని, చదువును మించిన దైవం లేదని ప్రతి విద్యార్థి గమనించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహాచారి కోరారు. గురువారం పెద్దకడబూరులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ పథకాన్ని ఈ నెల ఆఖరి వరకు పొడగించినట్లు తెలిపారు. ఈ పథకం కోసం ధరఖాస్తు చేసుకున్న వారు నెట్ సెంటరు నందు ఇచ్చిన ఫారాలను, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటోను తీసుకుని ఎమ్మిగనూరు లోని సిద్దార్థ కాలేజి రెండో అంతస్తులోని విశ్వకర్మ కౌశల్ యోజన కేంద్రం నందు ఇవ్వాలని కోరారు.

ఈ నెల 4న జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రవీంద్ర గ్లోబల్ స్కూల్, పందిపాడు రోడ్డు వెంకయాపల్లి, నందికోట్కూర్ రోడ్, కర్నూలు నందు నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎస్.శామ్యూల్ పాల్ అన్నారు. మండల స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికైన ప్రాజెక్టులను జిల్లాస్థాయి పోటీలకు పంపాలని సూచించారు. భౌతిక, రసాయన శాస్త్రాలు, గణితం, ఎర్త్ స్పేస్సైన్స్, పర్యావరణం, ఇంజనీరింగ్, బయోసైన్స్, బయోకెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్సుల్లకు సంబంధించిన అంశాలలో ప్రాజెక్టులను ప్రదర్శించేలా ప్రోత్సహించాలని సూచించారు. మండలస్థాయిలో వ్యక్తిగత, గ్రూప్, టీచర్ల వారీగా ప్రాజెక్టులను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. శాస్త్రీయ దృక్పథం, సామాజిక ప్రయోజనకారిగా ఉన్న ప్రాజెక్టులను రూపొందించాలని పేర్కొన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలల నుంచి ఒక్కొక్క ప్రాజెక్టుతో సైన్స్ పెయిర్‌లో పాల్గొనాలన్నారు.

ప్రభుత్వ భూమిని పేద రైతులకు ఇవ్వాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని ప్రభుత్వ భూమిని పేద రైతులకు ఇవ్వాలని సిపిఐ పెద్దకడబూరు మండలం, తాలూకా సమితి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం కర్నూలులో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వ భూమిని పేద రైతులకు ఇవ్వాలని, గత రెండు సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూమిని ఒక భూస్వామి ఆ భూమి నాది అని అడ్డు పడి రైతులకు దక్కకూడదని దౌర్జన్యము చేస్తున్నాడన్నారు. మండల తహసీల్దార్ ప్రభుత్వ భూమి భూస్వామికి చెందదని, అది ఖాళీ భూమని తహసీల్దార్‌పై అధికారులకు ఆధారాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర నాయకత్వం కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించి ప్రభుత్వ భూమిని పంచి భూమి లేని రైతులకు ఇప్పించి, కమ్యూనిస్టులు ప్రజలకు అండగా ఉన్నారని భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మునెప్ప, సర్దాజ్ పటేల్, తిక్కన్న పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కష్టపడి పని చేద్దాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి మనమందరం సమిష్టిగా కష్టపడి పని చేద్దామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు, పుస్తకాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులంతా కష్టపడి పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సంక్రాంతి పండుగ సందర్భంగా లిజనవరి 11, 12 తేదీల్లోలి ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణిలు పిలుపునిచ్చారు. గురువారం సీఆర్ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏపీ మహిళా సమాఖ్య నగర్ కార్యదర్శి భారతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ కర్నూలు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే కొత్త పంటలు ఇంటికి వచ్చిన సందర్భంగా రైతులు రైతు కూలీలు గ్రామాల్లో ఎంతో సంబరంగా హరిదాసు కథలు గంగిరెద్దులు రంగురంగుల హరివిల్లులతో ముగ్గులు గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి మామిడి తోరణాలతో ఇండ్లు అలంకరించి, బంధుమిత్రులతో ప్రతి ఇంట్లో సంక్రాంతి పండగ కళకళలాడుతూ ఉండేదన్నారు. ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో ఉరుకుల పరుగుల జీవితంలో ఇలాంటి సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగై పోతున్నాయన్నారు. ఏపీ మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 11, 12 తేదీల్లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని, ఈ ముగ్గుల పోటీల్లో పదమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు పాల్గొన్న వారి అందరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, నగర కార్యదర్శి అశోక్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి రేణుక, నగర అధ్యక్షురాలు నగర ఆఫీస్ బేరర్స్ పావని, ఆశా బేగం, సోఫియా, విజయ, శైలజ మునెమ్మ తదితరులు పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యూపీఎస్ఎఫ్ ఉపాధ్యాయ సంఘం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా విద్యా శాఖ అధికారి సమల్ పాల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు గురువారం యూపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రాఘవేంద్ర రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రంగనాథ్ రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, సిటీ అధ్యక్షులు నాగన్న, సిటీ మాజీ అధ్యక్షులు కరుణాకర్, మాజీ అధ్యక్షులు ఎన్.క్రిష్టఫర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమారు శ్రీనివాసరావు, శ్రీనివాస్, నాగరాజ్, ముంతాజ్ బేగం, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర - నందవరం : గ్రామాల అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో పుల్లయ్య, ఈవోపీఆర్డీ సందీప్ కోరారు. గురువారం మండల పరిధిలోని నాగలదిన్నెలో ఎంపీడీవో, హాలహర్విలో ఈఓపీఆర్డీలు గ్రామసభ నిర్వహించి, సచివాలయాలను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ పీఏసీ ఈకేవైసీ, ఎంఎస్ఎంఈ సర్వేలను ఆలస్యం చేయకుండా త్వరితంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నివేదిక తయారు చేసే వాటిని గ్రామ సభల్లో ప్రజల చేత ఆమోదింప చేయాలనీ, గ్రామమునందు ఇంటి పన్నుల వసూళ్ల, తాగునీటి సమస్యల, పారిశుధ్యం, ఉపాధి పనుల, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెద్దారెడ్డి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంక్ నిర్మించండి

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద మల్లమ్మ సత్రం వద్ద మంచి నీటి ట్యాంక్ నిర్మించాలని వార్డు మెంబర్ శశి కుమార్ ప్రజలు రారా వినిద్దు, చంద్ర, మారేష్ సర్పంచ్ చలువది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ చెరువాది రంగమ్మ అధ్యక్షతనలో గ్రామసభ జరిగింది. వార్డ్ ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంచి నీటి ట్యాంక్ నిర్మించి ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాలనీ వార్డ్ మెంబర్, ప్రజలు కోరారు. ఊరు వాకిలి నుండి స్థానిక బస్టాండ్ వరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రోడ్డు అధ్వానంగా ఉన్నందున ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. ప్రజా సమస్యలను వెంటనే తీర్చాలని కోరారు.

బీఈడీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్టీకే నాయక్ ఆదేశాల మేరకు బీఈడీ రెండవ సెమిస్టర్ పరీక్షలు నేటి నుండి 7వ తేదీ వరకు వరకు జరుపుటకు ఏర్పాట్లు చేసినట్లు పరీక్ష నిర్వహణ అధికారులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పరీక్షలు 17 పరీక్ష సెంటర్స్‌లో జరుగుతున్నాయని, 3650 రెగ్యులర్, 319 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

యాజమాన్య కమిటీ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు :మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీకి ఒకరోజు శిక్షణా తరగతులు మండల విద్యాధికారులు సువర్ణల సునియం, రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. మండల పరిధిలోని 43 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లలకు శిక్షలు రామన్న, నాగరాజు, తులసిరాం పాఠశాల యాజమాన్యం కమిటీ బాధ్యతలు, బాలల హక్కులు, పరిరక్షణ లపై వివరించారు. పాఠశాల సామాజిక తనిఖీ, పాఠశాల అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు వాటి పరిష్కారాలు తదితర వాటిపై శిక్షణ తరగతులలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - నందవరం : నది కైరవాడి గ్రామంలో బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు టీడీపీ నాయకులు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నదికైరవాడి గెలుపొందిన విజేతలకు ముగతి గణపతి లెవెన్ టీంకు విన్నర్ రూ. 15116, రన్నర్‌గా గెలుపొందిన నదికైరవాడి 11 లైన్స్ టీంకు రూ.10116లను టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కాశీం వలి, ధర్మపురం గోపాల్, ఐటీడీపీ తాలూకా అధ్యక్షుడు కురువ వీరేష్, బజారి, మిట్టాసోమాపురం వీరేష్ సత్య రెడ్డిలు అందజేశారు. నాగేంద్రప్ప, తాయన్న, వీరాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, ఈరన్న, దేవదాసు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కొత్త మంచినీటి ట్యాంక్ నిర్మిస్తాం

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద ప్రజలకు వచ్చే వేసవి కాలానికి కొత్త మంచినీటి ట్యాంక్ నిర్మిస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ అన్నారు. పంచాయితీ కార్యాలయ ఆవరణంలో గురువారం సర్పంచ్ చెలువాది రంగమ్మ అధ్యక్షతనలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ మాట్లాడుతూ ఇంటి పన్నులు, అంగళ్ళ లైసెన్సులు, కొళాయి పన్ను ఇతర పన్నుల ద్వారా పంచాయతీకి రూ.45 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని, అదే స్థాయిలో వివిధ రూపాల్లో రూ.42 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఒకే నీటి ట్యాంకు ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయడానికి ఇబ్బంది కలుగుతుందని, చిన్నప్పకొండలో కొత్త మంచినీటి ట్యాంకు నిర్మాణంతోపాటు కొత్త మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సులభంగా నీటి సరఫరా చేయడానికి ఎంతో అనుకూలమవుతుందన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడానికి పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడు కృషి చేస్తుందని సకాలంలో ప్రజలు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, లైసెన్స్ ఫీజులు ఇతర పన్నులను చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. 950 అక్రమ కొళాయి కనెక్షన్లను సర్వే ద్వారా గుర్తించామని, అక్రమ కొళాయిలు పొందిన వారు వెంటనే రెండు వేల రూపాయలు చెల్లించి, ధృవీపారణ పత్రాన్ని పొందాలన్నారు. మిగిలిన కంతులు ఏడాదికి ఒకసారి చెల్లించాలని కోరారు. సర్పంచ్ రంగమ్మ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని మిగిలిన సంవత్సరంలో ప్రజా సమస్యలు పరిష్కరించడమే కాక అభివృద్ధికి అంకితం అవుతామని అన్నారు. గ్రామంలో మంచినీటి సరఫరా, పారిశుధ్య లోపం జరగకుండా చూస్తున్నామని గ్రామ సుందరీకరణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సర్పంచ్ రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, వార్డు నంబర్లు చిన్న మల్లయ్య, శశి, ఖాదర్ బాష, బీజేపీ మండల కన్వీనర్ ప్రసాద్, సీనియర్ నాయకులు చిదానంద, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతి ఒక్కరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కర్నూలు రీజియన్ మేనేజర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక బి.క్యాంపు ఆర్ అండ్ బీ క్వార్టర్స్ నందు సమగ్ర శిక్ష సహకారంతో నిర్వహిస్తున్న పూర్ పీపుల్స్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయనందు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. కార్యక్రమం సంస్థ వ్యవస్థాపకుడు వెంకట శివుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కర్నూలు రీజియన్ మేనేజర్ టి.శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల రిటైర్డ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ జేసీ నాథ్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్రాంత లయన్ పి.వెంకటేశ్వర్లు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కె. వెంకట రమణయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యములో, క్రమశిక్షణ, అంకితభావం అలవర్చుకుంటే చదువుకు పేదరికము అడ్డంకి కాదన్నా విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమం నిర్వహణలో దోహదపడిన ఉమామహేశ్వరీ, కేశవ, ఆదినారాయణ,రూపలను అతిథులు ప్రశంసించారు.

కేఈ కుటుంబంతోనే అభివృద్ధి సాధ్యం..

విశాలాంధ్ర- వెల్దుర్తి: అభివృద్ధి అంటేనే కేఈ కుటుంబంతోనే సాధ్యమని సీనియర్ టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతుందని, ఆరు నెలల్లోనే మండలంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మండలంలో ఏ మూల చూసిన రోడ్లు దరిద్రంగా ఉంటే కేఈ శ్యాంబాబు చొరవతో మండలంలో అనేక సీసీ రోడ్లు వేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ చూసిన గుంతలమయం, రాకపోకలకు ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అప్పట్లో మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి హయాంలో నియోజకవర్గంలో నాలుగు మహాత్మ జ్యోతిరావు పూలే స్కూలు కేఈ శ్యాంబాబు సంబంధిత అధికారులతోమాట్లాడి తెప్పించిన ప్రారంభించడంతో ప్రస్తుతం స్కూల్లో వందల విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వెల్దుర్తి పట్టణంలో తాగు నీటి సమస్య చాలా తీవ్రంగా ఉండడంతో రెండు కోట్ల నిధులు తెప్పించి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం టిడిపి, కేఈ కృష్ణమూర్తి హయాంలోనే కార్యక్రమం జరిగింది. కేఈ ప్రభాకర్ హాయంలో కూడా మండలంలో చాలా చోట్ల అభివృద్ధి జరిగింది. కేఈ కుటుంబం అంటేనే అభివృద్ధి అని ప్రజలకు తెలుసన్నారు. మాజీ మండల అధ్యక్షుడు సూదేపల్లి జయరాముడు, వెంకటేష్, వడ్డగేరి యూత్ లీడర్ మహేష్ బాబు, ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, హరి, గోవర్ధనగిరి గోపాల్, మద్దిలేటి పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల వారీగా ప్రభుత్వ శాఖలు సమగ్రమైన వివరాలివ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా ఆయా శాఖల వారీగా సమగ్రమైన వివరాలను ఇవ్వాలని ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణ అంశానికి సంబంధించి ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా తొలుత జిల్లా అధికారులతో సమా వేశం నిర్వహించారు. అనంతరం ఈ అంశంపై వ్యక్తులు, వివిధ సంస్థల నుండి వినతిపత్రాలను స్వీక రించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఆగస్ట్ 1, 2024 న వెలువరించిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల ననుసరించి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పై విచారణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషనన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం లోని అన్ని పూర్వపు జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈ అంశంపై వ్యక్తులు, సంస్థల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఎస్సీ ఉప కులాల వారీగా పూర్తి స్థాయిలో సమగ్రంగా వివరాలను పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ కులాలకు సంబంధించిన గణాంకాలను కలెక్టర్ ఏకసభ్య కమిషన్‌కి వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తులసీ దేవి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 03, జనవరి 2025

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

విశాలాంధ్ర - కర్నూలు : పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్‌లో 3వ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీజి.బిందు మాధవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం 600 మంది అభ్యర్ధులను పిలిచారు. 283 మంది అభ్యర్ధులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 224 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 165 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్‌లో 196 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు 3వ రోజు 204 మంది అర్హత సాధించారు. ఏదైనా సమస్యలపై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28వ తేదీన హాజరు కావాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, డీపీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

భారీ పేలుడుతో రైతులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: బోరు బావి నుంచి భారీ పేలుడు సంభవించి ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని చిన్న పెండేకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు..చిన్న పిండేకల్ గ్రామానికి చెందిన చంద్ర పొలంలో నెల క్రితం కొత్త బోరు బావి వేయించారు. గురువారం చంద్ర, పుష్పావతి, జయరాంల పొలంలో బోరుబావికి పైపులు దింపుతుండగా పైపులకు రాయి అడ్డగించినట్టు ఉండడంతో షేక్ చేసే సమయంలోనే భారీ పేలుడు సంభవించింది. భూమిలో నుంచి మట్టి, రాళ్ల పేలి ఆ ముగ్గురు రైతుల ముఖాలకు తీవ్ర గాయాలు సంభవించాయి. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు గమనించి, చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ తీవ్ర గాయాలు అయినందున మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేసినట్లు క్షత గాత్రుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఎప్పుడు చూడ లేదని వినలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

ముమ్మాటికీ ఆ రైతు తప్పిదమే: బోరు బావి పేలుడు ఘటనలో గాయపడిన చంద్ర ముమ్మాటికి తప్పిదమే అంటూ చిన్న పెండేకల్ గ్రామ ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. రైతు చంద్రకు సంబంధించిన బోరుబావిలో పైపులు దింపేందుకు రాళు అడ్డం వస్తున్నాయని జయరాం సలహాలతో సదరు రైతు చంద్ర బోరుబావిలోకి (పెద్దపెద్ద గుండెలను) పేల్చేలే మందు పౌడర్ వేసినట్టు సమాచారం. మందు పౌడర్ బోరుబావిలోకి వేసిన 15 రోజులు దాకా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని తెలిసినప్పటికీ, బోరు బావిలో పైపులు దించండి అని జయరాం సలహా చెప్పినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత ఘటనపై తాలూకా ఎస్సై రామాంజనేయులును వివరణ కోరగా బోరు బావిలో బ్లాస్ట్ అయితే కాలేదన్నారు. బోరు బావులోకి పైపులు దించడంతో గ్యాస్ ఉత్పత్తి జరిగి, ఒక్కసారిగా గ్యాస్ బయటకు దూసుకు రావడంతో సదరు రైతులకు ముఖానికి బొబ్బర్లు రావడము జరిగిందని ,ఎక్కడ కూడా రక్తపు గాయాలు కాలేదని, కేసు పెట్టబోమని వివరణ ఇచ్చారు.

ప్రపంచ దేశాలు మెచ్చిన నేత మన్మోహన్ సింగ్

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు: ప్రపంచ దేశాలు మెచ్చిన నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు పరిగెల మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభను డీసీసీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశానికి నీతివంతమైన పాలన అందించిన వ్యక్తి మన్మోహన్ సింగ్‌ని కొనియాడారు. ప్రధాన మంత్రిగా ఎన్నో సాహసోపేత పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాష, మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అండర్ -14 క్రికెట్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అమలా పురంలో జరిగిన అండర్ -14 బాలుర క్రికెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ నేతృత్వంలో క్రికెట్ విజేతలతో కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ పి. రంజిత్ బాషాను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన క్రీడాకారులను అభినందించారు. పాట్నాలో జరగబోయే జాతీయస్థాయి క్రికెట్‌కు ఎంపికైన నలుగురు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సత్తా చాటి జిల్లా పేరు ఇనుమడింప జేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఉమ్మడి కర్నూలు జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలు గిడ్డయ్య, శ్రీనాథ్ గార్లను, జట్టు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించిన శేఖర్, పాల్ సుధాకర్, రఫీక్, సుబ్రమణ్యంలను ప్రశంసించారు.

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయరాదు

విశాలాంధ్ర -ఆలూరు : రాష్ట్రంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణను రద్దు చేయాలని, ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును, క్రిమిలేరు రద్దు చేయాలని, రాష్ట్రంలో కులగణ న చేసి, జనాభా నిష్పత్తి ప్రకారం 23శాతం రిజర్వేషన్లు పెంచాలని, మాదాసి కురువ, మాదరి కురువ, బుడగ జంగాల వారిని, ఎస్సీ జాబితాలో నుండి తొలగించాలని, మాల మహానాడు జిల్లా కార్యదర్శి వన్నూరప్ప, మాల మహానాడు జిల్లా సభ్యులు బొజ్జప్ప, పలు వినతులతో కూడుకున్న వినతి పత్రం ఎస్సీ ఉపాకులాల ఏకసభ్య కమిషన్ మిశ్రాకు అందజేశారు. ఏబీసీడీ వర్గీకరణ రిజర్వేషన్స్ కల్పించకుండా ఉండాలని, రాష్ట్రంలో దళితుల పైన దాడులు అధికమయ్యాయి అని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులపై అగ్రవర్ణాలు కౌంటర్ కేసులో పెట్టి దళితులను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుకుంద గోపాల్, ఈరన్న, వెంకట రాముడు పాల్గొన్నారు.

ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలి

విశాలాంధ్ర - తుగ్గలి: రాష్ట్రంలో ఎస్సీ లోని 59 కులాలకు రిజర్వేషన్ నందు అన్యాయం జరుగుతుందని రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం, జిల్లా అధికార ప్రతినిధి బొందిమడుగుల మల్లికార్జున అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలసి తమ ఎస్సీలకు జరుగుతున్న అన్యాయంపట్ల ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాలు 59 ఉన్నాయని ఎస్సీ లోని మాలకులస్తులకు మాత్రమే విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల నందు అత్యధికంగా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని ఈ విషయమై గతంలో ప్రభుత్వాలకు నివేదికల సమర్పించడం జరిగిందన్నారు. రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం, జిల్లా అధికార ప్రతినిధి బొందిమడుగుల మల్లికార్జున, ఆదోని డివిజన్ నాయకులు బాలరాజు తుగ్గలి అధ్యక్షులు పరమేష్ పాల్గొన్నారు.

వన్ మెన్ కమిషన్ వర్గీకరణ చేయాలి

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంస్థ అయిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్ 2008వ సంవత్సరం నుండి ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీ వర్గీకరణ కొరకు పార్లమెంట్ నందు మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పార్లమెంట్లో బిల్లు పెట్టాలని పలుమార్లు ధర్నా చేసినప్పటికీ న్యాయవాదుల వర్గీకరణ సాధించుట కొరకే పోరాటాలు చేయడం జరిగింది. గురువారం ఐఏఎస్ 19 కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా కర్నూల్ సునయన ఆడిటోరియంలో వినతి పత్రాలు తీసుకొని వర్గీకరణ చేయుట కొరకు ప్రభుత్వాలు అనుకూలంగా స్పందించడంతో ఈరోజు ఒక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీలు అభిప్రాయాల ప్రకారం వినతులను స్వీకరించడం జరిగింది. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ బీఎస్ రవికాంత్ ప్రసాద్, సామ్సన్, మహేష్, రాజేష్, విక్రమ్ సింగ్, బల్గర్ హుస్సేన్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కృషి పండ్ల తోట రైతు సేవా సంఘం అధ్యక్షుడు బైరాపురం షేక్ మహబూబ్ బాష అన్నారు. గురువారం మండలంలోని సిద్ధపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సులో కృషి పండ్ల తోట రైతు సేవా సంఘం అధ్యక్షుడు బైరాపురం షేక్ మహబూబ్ బాష మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు గ్రామంలో నిర్వహించడం రైతులకు చాలా సంతోషకరమైన విషయం అన్నారు. వారి పొలాల యొక్క సమస్యలు ఏమి ఉన్నా కానీ ఆ సదస్సులో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.

జేసీ విష్ణు చరణ్‌కు చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణు చరణ్ కు ఆయన చిత్ర పటాన్ని ఆళ్లగడ్డ వినియోగ దారుల రక్షణ మండలి అధ్యక్షులు మరియు చిత్రకారుడు విజయ్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రాన్ని వీక్షించిన సబ్ కలెక్టర్ విష్ణు చరణ్ చిత్రకారుడు విజయ్ పనితనాన్ని మెచ్చుకొని అభినందించారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు శిక్షణ

విశాలాంధ్ర - జిల్లా పరిషత్, కర్నూలు: కర్నూలు రూరల్ మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు మండల స్థాయి ఓ రోజు శిక్షణ కార్యక్రమం గురువారం కర్నూలు ఎంపీపీ హాల్లో నిర్వహించారు. డిప్యూటీ డీఈవో ఎన్.హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి 74 మంది ప్రధానోపాధ్యాయులు 74 మంది పాఠశాల ఎస్ఎంసి చైర్పర్సన్ హాజరైనారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి జి.రఘునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్య కార్యక్రమాల గురించి వివరించారు. కర్నూలు మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్.హనుమంతరావు మాట్లాడుతూ పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని శుచి శుభ్రతతో కూడిన ఆహారం వడ్డించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 వినోద్ కుమార్, రిసోర్స్ టీచర్స్ ఎస్ విజయమ్మ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, బాబురావు పాల్గొని ఎస్ఎంసీ సభ్యులు, ఎస్ఎంసి కమిటీ, ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి చేపట్టబడే కార్యక్రమాలను తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించడం జరిగింది.

అర్జీలను పరిశీలించి న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిందని తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం కోవెలకుంట్ల పట్టణ పరిధిలోని లింగాల గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి న్యాయంచేస్తామని తెలిపారు. అనంతరం రెవెన్యూ సదస్సులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, వీఆర్వో వీరన్న, టిడిపి నాయకుడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పేకాట స్థావరంపై దాడి చేశామని తెలిపారు. వారి వద్ద నుండి రూ,7 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

ఘనంగా సమన్వయ కర్త జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలో టీడీపీ, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న సమస్యలను పిడతల సుధాకర్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించారని, గతంలో నంద్యాలలో జరిగే ఎన్నో సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారని ఆయన అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు సందీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌లు అందజేసిన ఎస్టీయూ

విశాలాంధ్ర - కర్నూలు రూరల్: నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకుని ఎస్టీయూ జిల్లా నాయకత్వం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అవసరమయే పరీక్ష ప్యాడ్‌లను జిల్లా విద్యా శాఖ అధికారికి అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్టీయూఏపీకు సంబంధించిన 2025 సంవత్సరం దైనందిని, కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచితంగా పరీక్ష పాడ్స్ ను అందించడం అభినందనీయమన్నారు. పదో తరగతిలో 100 శాతం ఫలితాలకు కృషి చేయాలన్నారు. దైనందినిలో పొందుపరిచిన అంశాలు ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టీకే జనార్ధన్ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి.సుంకన్న సీనియర్ నాయకులు, ఇస్మాయిల్, హనుమంతు రెడ్డి, శ్రీధర్, సుధీర్,శివ నాగి రెడ్డి, గోవింద్ నాయక్, మహమ్మద్ షఫీ, దేవదాస్, సెహర్ రెడ్డి, ఉస్మాన్, నారాయణ, పెద్దయ్య, ఏళ్ల నాగరాజు, పవిత్రన్, సురేష్, వెంకట్రాముడు, హుస్సైన్ మియ్యా, మూర్తుజా వలి, రామాంజినేయులు, బాల కృష్ణ, పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని మూడు రాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం గురువారం అత్యంత వైభవంగా చేసారు.శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చాగలమర్రి: భూ సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. గురువారం స్థానిక పాత పంచాయతీ కార్యాలయ వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలపై గ్రామ సభల్లో రైతుల నుంచి అందుతున్న ఆర్జీలు అన్నింటిని పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.కార్యక్రమం లో మండల సర్వేయర్ మద్దిలేటి,ఆర్ఐ అబ్దుల్ సత్తార్, విఆర్ఓలు,సచివాలయాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

సాయి సంతోష్ రెడ్డి మృతదేహాన్ని గుర్తించి, అప్పగించండి : ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్‌లో గల్లంతయిన సాయి సంతోష్ రెడ్డి మృత దేహాన్ని గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించే చర్యలు వేగవంతం చేసి సహాయం చేయాలని కోరుతూ గురువారం తమిళ నాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉత్తరం వ్రాశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బరువెక్కిన హృదయంతో, ప్రగాఢమైన వేదనతో ఒక కుటుంబాన్ని ఊహకందని బాధను మిగిల్చిన సంఘటన అని, సాయి సంతోష్ రెడ్డి, బిఇ మొదటి సంవత్సరం చదువుతున్న 18 ఏళ్ల విద్యార్థి అని సవిత యూనివర్శిటీలో చదువుకుంటూ నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్రం లొకేషన్‌ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ నీటిలో విషాదకరంగా మునిగి పోయారని తెలిపారు. సాయి సంతోష్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని నందివర్గం గ్రామానికి చెందినవారని, మృతదేహాన్ని వెలికితీసేందుకు తక్షణమే ముమ్మర చర్యలు తీసుకునేలా పోలీసులు, నేవీని ఆదేశించాలని ఆమె తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు.

క్రికెట్ టోర్నమెంట్‌కు సర్పంచ్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలో ఈ నెల 6న సోమవారం సంక్రాంతి పండగ సందర్భంగా వెలుగోడు తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ ఆర్గనైజర్స్ రామకృష్ణ, జయరాముడు, శీను, సురేష్, నాగశివ, తిమ్మప్పలు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్నదలచిన ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 5వ తేదీలోగా 600 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. నీలం సంజీవరెడ్డి డిగ్రీ కళాశాల పక్కన మైదాన స్థలంలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్ నందు గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.30,016 ట్రోఫీతో కలిపి, రెండో బహుమతి రూ.15,016 ట్రోఫీతో, మూడో బహుమతిగా రూ.7016 ట్రోఫీతో కలిపి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి మ్యాచ్ నందు అంపైర్లదే తుది నిర్ణయం. ఒకే టీమ్ నందు ఒకే ఊరికి చెందిన 9మంది ప్లేయర్లు ఉండవలెను. ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని రావలెనని కోరారు.

పార్టీలో చేరికలపై కార్యకర్తలు, నేతల అసంతృప్తి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోని టీడీపీ, జనసేనా, బీజేపీలో చేరడానికి వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రయత్నం, అందుకు కూటమిలోని పార్టీలు సానుకూలతగా ఉండటంపై టీడీపీలో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికలలో విజయఢంకా మోగించిన తరువాత వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి ఆయన క్యాబినెట్‌లో ఉన్న పలువురు మంత్రులు, కీలక నేతలు అప్పటి ప్రతిపక్షనేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు యువత లోకేష్‌పై వారి కుటుంబ సభ్యులపై, పార్టీ నేతలు అచ్చమనాయుడు, కొల్లురవీంద్ర, జేసీప్రభాకర్‌రెడ్డి, బీసీ జనార్ధనరెడ్డి, నారాయణ లాంటివారిపై అక్రమకేసులు పెట్టడం వారిని జైలులో పెట్టండం కూడా తెలిసిందే. చంద్రబాబునాయుడు లాంటి పెద్దనాయకున్ని కూడా 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో మౌళిక వసతులు కూడా కల్పించకుండా ఇబ్బందులకు గురిచేసింది. యువనేత పాదయాత్రలో అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో 2024లో వైసీపీ ఘోరఓటమి పాలైంది. పార్టీ జగన్‌మోహన్‌రెడ్డి తప్ప అయన పార్టీనేతలు అందరూ ఓటమిపాలైనారు. 5 సంవత్సరాల వైసీపీ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి చెందిన పార్టీని తిరస్కరించారు. కొంత మంది నేతలు ఎన్నికల సమయంలోనే కూటమి భాగస్వామ్య పార్టీలలో చేరి తిరిగి సీట్లు పొంది వెంటనే మరోసారి విజయం సాధించారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం బారీవిజయం సాధించడంతో వైసీపీ నేతలకు కంటిపై కునుకులేకుండా పోయింది . మేకపోతు గాంభీరం ప్రదర్శిస్తున్నా 5 సంవత్సరాలు తాము ఇబ్బంది కలిగించిన వారు తమను విడిచి పెట్టరని ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే బోరుగడ్డ అనిల్‌కుమార్, సజ్జల కుటుంబంపై కేసులు నమోదు అయ్యాయి. మాజీ మంత్రి పేర్నినాని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు.5 సంవత్సరాలలో జరిగిన అక్రమాలపై విచారణ చేసి కేసులు నమోదు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీంతో వైసీపీ నేతలు గుండెల్లో గుబురు రేపుతుంది. అనేక మంది పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 5 సంవత్సరాలు ఇబ్బందులు పెట్టి ఇప్పుడు కూటమి పార్టీలో చేరితో వారు నిజాయితీ పరులు అయితారా అని టీడీపీలోని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇబ్బందులు గురిచేసిన వారిని ఎలా పార్టీలోకి చేర్చుకుంటారని ప్రశ్నిస్తున్నారు.స్థానిక సంస్థ ఎన్నికలోల పార్టీల్లో వర్గాలు ఏర్పడి ఇబ్బందులు జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున కూటమి పార్టీలో చేరేందుకు అనేక మంది మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు క్యూలో ఉన్నట్లు ప్రచారం ఉంది.ఇదే విధ ంగా కర్నూలు జిల్లాలో కూడా కొంత మంది నేతలు జనసేన, బీజేపీలో చేరతారని ప్రచారం జరుగుతుంది. ఇదే జరిగితే పార్టీలో అసంతృప్తులు పెరుగుతాయని,5సం జెండా మోసిన కార్యకర్తలకు ఇబ్బందులు వస్తాయని కార్యకర్తలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.